www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 13 జూన్ 2024

మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న పిఠాపురం ఎంఎల్‌ఎ, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

కొత్తవారికి పట్టం

- పవన్‌కళ్యాణ్, కందుల దుర్గేష్, సుభాష్‌లకు మంత్రి పదవులు
- చంద్రబాబు కేబినెట్‌లో సీనియర్లకు దక్కని చోటు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర మంత్రి వర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ముగ్గురికి కేబినెట్‌లో స్థానం దక్కింది. జిల్లా నుంచి ఈ సారి కొత్తవారికి బాబు పట్టం కట్టారు. పిఠాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నిడదవోలు ఎంఎల్‌ఎ కందుల దుర్గేష్, రామచంద్రపురం ఎంఎల్‌ఎ వాసంశెట్టి సుభాష్‌లకు అమాత్య పదవులు లభించాయి. అయితే వీరికి శాఖలు కేటాయించాల్సి ఉంది. జనసేన అధినేతకు డిప్యూటీ సీఎం పదవి ఇప్పటికే ఖాయమైనట్టు తెలుస్తుంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా చేసిన సందేశాలు దీనికి బలాన్ని చేకూరుస్తున్నాయి. డిప్యూటీ సిఎంతో పాటూ మరో కీలక పదవిని పవన్‌కళ్యాణ్‌కు అప్పగించే అవకాశం కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్‌తో పాటూ మొదటి సారి అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతున్న దుర్గేష్, సుభాష్‌లకూ ఏ శాఖలను కేటాయిస్తారనేదానిపై జిల్లా ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

పవన్ కళ్యాణ్ 2008లో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. యువరాజ్యం అధ్యక్షుడిగా పిఆర్‌పి తరుపున ప్రచారం నిర్వహించారు. కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో చిరంజీవి తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో పవన్ రాజకీయాలకు దూరమయ్యారు. తిరిగి వస్తాడని ఎవ్వరూ ఊహించని తరుణంలో 2014లో జనసేన పార్టీని స్థాపించి, క్రియాశీల రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో పోటీ చేయకుండానే టిడిపికి మద్దతు ఇచ్చారు. 2019లో విడిగా పోటీ చేయగా రెండు చోట్లా పోటీ చేసిన పవన్ ఓటమిని చవి చూసారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఒకే ఒక్క సీటుని దక్కించుకున్నారు. వైసీపీ పాలనపై వ్యతిరేకత వ్యక్తమైన తరుణంలో పవన్ 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీలతో పొత్తు పెట్టుకుని 21 స్థానాల్లోనూ జనసేన విజయం సాధించేలా కషి చేశారు. పిఠాపురం నుంచి బరిలో దిగిన ఆయన వైసీపీ అభ్యర్థి వంగా గీతపై 70 వేలు పైచీలుక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్న కందుల దుర్గేష్ నిడదవోలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.రాజమండ్రి రూరల్ జనసేన టికెట్ ఆశించగా చివరి నిమిషంలో నిడదవోలు నుంచి పోటీ చేయాల్సి వచ్చింది. వైసీపీ అభ్యర్థి శ్రీనివాసనాయుడుపై 33,304 ఓట్ల మెజార్టీతో విజయం సాదించారు.కాంగ్రెస్ నుంచి రాజకీయ ఆరంగేట్రం చేసిన దుర్గేశ్ వివిధ హోదాల్లో పనిచేసి ఎమ్మెల్సీ అయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో రాజమండ్రి లోక్ సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి ఓడిపోయారు. 2016లో వైసీపీలో చేరారు. 2018లో జనసేనలో చేరిన ఆయన 2019 ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. తాజా ఎన్నికల్లో నియోజకవర్గం మారి భారీ విజయాన్ని సాధించి మంత్రివర్గంలో చేరారు.

అమలాపురం మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నుంచి టీడీపీ అభ్యర్థిగా విజయం సాదించారు. వైసీపీ రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శిగా పనిచేసిన సుభాష్ అమలాపురం అల్లర్ల ఘటన తర్వాత మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తదితర వైసీపీ నాయకులతో విభేదాలు రావడంతో టీడీపీలో చేరారు. టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేయగా బీసీ కోటాలో ఆయనకు చివరకు టికెట్ దక్కింది. తల్లి కష్ణకుమారి ప్రస్తుతం అమలాపురం కౌన్సిలర్ గా పని చేస్తున్నారు. సుభాష్ తండ్రి, తాత రెండుసార్లు కౌన్సిలర్లుగా పనిచేశారు. అనూహ్యంగా రామచంద్రాపురం నుంచి పోటీ చేసి విజయం సాధించిన ఈయన ఇప్పుడు మంత్రివర్గంలో స్థానాన్ని సంపాదించుకున్నారు.

కొణిదెల పవన్‌కళ్యాణ్

వయస్సు : 56 ఏళ్లు
విద్యార్హత : ఇంటర్మీడియట్ **నియోజకవర్గం :** పిఠాపురం
కుటుంబం : భార్య అన్నా లెజినోవా, పిల్లలు అకీరానందన్, ఆద్య, మార్క్‌శంకర్ పవనోవిచ్, పొలెనా అంజనా పనవనోవా
రాజకీయ ప్రవేశం : 2008లో రాజకీయాల్లోకి వచ్చారు. పిఆర్‌పిలో యువజన విభాగం అధ్యక్షునిగా పనిచేశారు. అనంతరం పిఆర్‌పి కాంగ్రెస్‌లో విలీనంతో బయటకు వచ్చారు. 2014లో జనసేన పార్టీని స్థాపించారు. 2019లో బిఎస్‌పి, వామపక్షాలతో పొత్తుపెట్టుకుని పోటీ చేశారు. భీమవరం, గాజువాకలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పిఠాపురం నుంచి పోటీ చేసి గెలుపొందారు.

కందుల దుర్గేష్

వయస్సు : 62
విద్యార్హత : ఎంఎ **నియోజకవర్గం :** నిడదవోలు
భార్య : ఉషారాణి(లేటు), కుమారుడు : డాక్టర్ కృష్ణతేజ
కుమార్తె : శ్రీరంగప్రియ
రాజకీయ ప్రవేశం : 1984లో కాంగ్రెస్ యువజన విభాగం తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రటరీగా చేశారు. 2004-2012 వరకూ పిసిసి సభ్యునిగా కొనసాగారు. 2007-2013 వరకూ కాంగ్రెస్ ఎంఎల్‌సిగా పనిచేశారు. 2018లో జనసేనలో చేరారు. 2019 ఎన్నికల్లో రాజమహేంద్రరం రూరల్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2019-24 వరకూ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా సేవలందించారు. 2024 ఎన్నికల్లో నిడదవోలు నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

వాసంశెట్టి సుభాష్

వయస్సు : 46 సంవత్సరాలు
విద్యార్హత : బిఎస్‌సి, ఎల్‌ఎల్‌బి **నియోజకవర్గం :** రామచంద్రపురం,
కుటుంబం : భార్య లక్ష్మీ సునీత(గృహిణి), కుమార్తెలు సత్యదివిత, సత్యదీక్షిత(కవలలు)
రాజకీయ ప్రవేశం : తాత సత్తిరాజు, తండ్రి సత్యం అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్లుగా పని చేశారు. తల్లి కృష్ణకుమారి ప్రస్తుతం కౌన్సిలర్‌గా ఉన్నారు. 2019 నుంచి వైసిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. అమలాపురం అల్లర్ల అనంతరం టిడిపిలో చేరారు. 2024 ఎన్నికల్లో రామచంద్రపురం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి మొదటి ప్రయత్నంలోనే ఎంఎల్‌ఎగా గెలిచారు. చంద్రబాబు కేబినెట్‌లో స్థానం పొందారు.

సీనియర్లకు దక్కని చోటు

ఎపి కేబినెట్‌లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సీనియర్లకు చోటు దక్కుతుందని విస్తతంగా ప్రచారం జరిగింది. ఏడుసార్లు ఎంఎల్‌ఎగా విజయం సాధించిన సీనియర్ నేత గోరంట్ల బుచ్చియ్య చౌదరికి దాదాపుగా అమాత్య పదవి ఖాయమైందని ఆయన అనుచరులు ప్రచారం చేసుకున్నారు. అలాగే పొలిట్ బ్యూరో సభ్యుడు, టిడిపి నేత యనమల రామకృష్ణుడికి కూడా మంత్రి బెర్త్ వస్తుందని అంతా ఆశించారు. తుని నియోజకవర్గానికి చెందిన ఆయన గతంలో ఎన్‌టిఆర్, చంద్రబాబు మంత్రివర్గంలో స్పీకర్‌గా, ఆర్థిక శాఖ మంత్రి వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తాజా మంత్రివర్గంలో దాదాపుగా చోటు ఖాయమైందని వార్తలు వినిపించాయి. హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసుకున్న నిమ్మకాయల చినరాజప్ప తాజా ఎన్నికల్లోనూ భారీ మెజారిటీతో గెలుపొందారు. గతంలో హోం మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ఆయన పని చేశారు. ఈసారి కేబినెట్‌లో తప్పకుండా చోటు కల్పిస్తారని జిల్లా వాసులు ఆశించారు. అలాగే మెట్ట ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు జ్యోతుల నెహ్రూ కూడా అమాత్య పదవి కోసం ఆశించారు. ఆయనకూ కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో జిల్లా ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. అలాగే మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు నాలుగుసార్లు ఎంఎల్‌ఎగా గెలిచారు. కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావూ నాలుగు సార్లు గెలుపొందడమే కాకుండా సీనియర్ నేతగా ఉన్నారు. వీరికి కూడా మంత్రివర్గంలో చోటు దక్కలేదు.

అంగన్‌వాడీ, ఆశ, భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న బేబీ రాణి

కార్మిక సమస్యలపై పోరాడుతూనే ఉంటాం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ప్రభుత్వాలు ఎన్ని మారిన నిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబీరాణి అన్నారు. బుధవారం కొత్తపల్లి ముప్పారు పచ్చియమ్మ కళ్యాణ మండపంలో అంగన్‌వాడీ, ఆశ, భవన నిర్మాణ కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడిన పార్టీ సిపిఎం అని అన్నారు. అంగన్‌వాడీలు 43 రోజుల పైబడి సమ్మె చేస్తే ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి పట్టించుకోకపోవడం, అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిలో ఉన్న సొమ్మును సంక్షేమ పథకాలకు మళ్లించి భవన నిర్మాణ కార్మి కులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. కార్మికులు తిరగబడితే ఎలా ఉంటుందో జరిగిన స్థానిక ఎన్నికల్లో చూపించారని గుర్తుంచుకోవాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను కాపాడేలా విధి విధానాలను రూపొందించాలన్నారు. లేకుంటే కార్మికుల పక్షాన పోరాటాలను సాగిస్తామన్నారు. కెవివి.సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పద్మ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి కె.నాగేశ్వరరావు, నాయకులు ఎం.ఆశా జ్యోతి, ఎం.లక్ష్మి, జి.శ్రీను, బి.గంగాధర్, వెల్లంకి సత్యనారాయణ, సోమరాజు, సూరిబాబు, సిహెచ్.సాంబశివకుమార్, సిహెచ్.చిన్ని, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ క్లబ్ వేసవినోదం విజయవంతం

మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని వలసపాకల గ్రామం లోని సుందరయ్య కాలనీ చిల్డ్రన్స్ క్లబ్ వేసవి వినోదం విజయవంతంగా ముగిసింది. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ టి.రాజా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ప్రభాకర్ వర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, చక్రవర్తి మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలకు సృజనా త్మకమైన, ఆలోచన కలిగించే కథలు, పాటలు నేర్పిం చడం జరిగిందన్నారు. పేద విద్యా ర్థులు విద్యలో రాణించేందుకు సుంద రయ్య కాలనీలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ట్యూషన్ సెంటర్‌ను నడిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు తిరుమల శెట్టి నాగేశ్వ రరావు యూటీఎఫ్ అసోసి యేట్ అధ్యక్షులు వివి.రమణ, కాకినాడ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి తనిషా, నాగరాజు, సిఐటియు నాయకులు ఎం.వెంకటరమణ, డి.సత్యనారాయణ, వి.సత్తిబాబు సుందరయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

పరిశ్రమ ఎదురుగా ధర్నా చేస్తున్న కార్మికులు

కొనసాగిన రాక్ సిరమిక్స్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - సామర్లకోట

అక్రమంగా తొలగించిన తమను విధుల్లోకి తీసుకోవాలంటే రాక్ సిరమిక్స్‌కు చెందిన కార్మికులు చేస్తున్న ఆందోళన 3వ రోజు కొనసాగింది. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. తమను అర్థాంతరంగా విధుల నుంచి తొలగించి 59 రోజులు పూర్తి అయ్యిందని అన్నారు. రోడ్డున పడి కార్మికులు తిరుగుతుంటే ఎసి రూమ్‌లలో యాజమాన్యం కూర్చుందన్నారు. 25 మంది కార్మికులను విధులను నుంచి తొలగించి మరో 40 మందిని తొలగించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. యాజమాన్యం లాభాల కోసం తప్ప కార్మికుల కోసం పట్టడం లేదని విమర్శించారు. తక్షణం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కుటుంబాలతో కలిసి ఆందోళన చేపడతామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు, అర్జున్‌రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న బుగత శివ

బాల కార్మిక నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజంలో బాల కార్మిక నిర్మూలన అందరి బాధ్యత అని ప్రత్తిపాడు బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగత శివ అన్నారు. బుధవారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. 14 ఏళ్ల బాల బాలికలతో పనిచేయిస్తే చట్టరీత్యా నేరస్తులు అవుతారన్నారు. బార్ సోసియేషన్ కార్యదర్శి బొంగులూరి మధుబాబు మాట్లాడుతూ కర్మాగారాల్లో, కాఫీ హోటల్లో, ఇళ్లల్లో బాలబాలికలతో పని చేయిస్తున్నట్లు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. న్యాయవాది అవసరాల దేవి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో బాల బాలికలు విద్యా హక్కు ముఖ్యమైనదని, వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుసుమంచి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

బాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన ప్రజలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సీఎం ప్రమాణస్వీకారోత్సవాన్ని వీక్షిస్తున్న కలెక్టర్ నివాస్

రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారాన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో భారీ ఎల్ఇడి స్క్రీన్స్‌పై ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. స్థానికంగా ఉన్న టిడిపి, జనసేన శ్రేణులు ఆయా కూడళ్ళ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన స్క్రీన్స్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షించి సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. **కాకినాడ:** కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జె.నివాస్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికా రులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు బుధవారం గన్నవరం కేసనపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించిన రాష్ట్ర నూతన సిఎం చంద్రబాబు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షిం చేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 19 ఎల్ఈడీ స్క్రీన్‌లు, టివి సెట్ల ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జిల్లా వాసులు చూశా రని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇన్‌ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీరమణి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధి కారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే స్మార్ట్ సిటీ కార్యాలయంలో కమిషనర్ జె.వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షించారు. **కాజులూరు:** మండలంలోని మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలతోపాటు, పంచాయతీ కార్యాలయాల్లో ఎల్ఇడి స్క్రీన్స్‌ను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలకు టిడిపి, జనసేన కార్యకర్తలు చేరుకుని మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటలక్ష్మి, గనీరాజు, పెద్దిరెడ్డి చంద్రరావు, యాళ్ళ మాణిక్యంబ, నాయ కులు దాట్ల బుచ్చిబాబు, అన్యం శ్రీరామ్, బొండా వెంకన్న, చల్లా బాబురావు తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు:** స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్‌పై మంత్రివర్గం ప్రమాణ స్వీకారాన్ని ఎంపిపి రాయుడు సునీత ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణసుహాసినిదేవి, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, రోళ్ళ చక్రవర్తి, దొరబాబు, పినపోతు నాగేశ్వరరావు, లంక రవి, పంచాయతీ కార్యదర్శి నున్న శంకర నారాయణ పాల్గొన్నారు.

సిఎంను కలిసిన 'పిల్లి' దంపతులు

సీఎం చంద్రబాబుతో పిల్లి దంపతులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మిలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉండవల్లిలో ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు వారిని అభినందించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంలో మీ యొక్క కృషి అమోఘమైనదని కొనియాడారు.

జోరుగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

ఎన్రోల్మెంట్‌లో పాల్గొన్న ఎంఇఒ శివరామకృష్ణయ్య

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్,ప్రభుత్వ స్కూల్స్‌లో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ ఉపాధ్యాయులు చేపడుతున్న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ మంచి ఫలితాలను ఇస్తుందని సామర్లకోట మండల విద్యాశాఖాధికారి-1 వై.శివరామకృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ స్కూల్స్‌లో చేరిన విద్యార్థులకు వారికి అవసరమైన కిట్స్ అందిస్తామన్నారు. పిఎం మహా పోషన్ ద్వారా పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అంద చేయనున్నట్లు పేరెంట్స్‌కు వారు వివరించారు. గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పిం చాలని హెచ్‌ఎం సాయిరామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, ఎ.ఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి

నూతనంగా ఎంపికైన కార్యవర్గం ప్రతినిధులు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రజా సమస్యల పరిస్కారమే లక్ష్యం కావాలని శ్రీ శివశంకర దుప్పట్ల సంక్షేమ సంఘం (సిఐటియు అనుబంధం) నూతన అధ్యక్ష, కార్యదర్సులు కరణం శ్రీనివాసరావు, కరణం సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం 40వ వార్షికోత్సవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామర్లకోటలో 40 సంవత్సరాలుగా సంఘం సభ్యులు సంక్షేమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలు నిర్వహించిందన్నారు. సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రి సేవలు మెరుగుపడిన క్రమంలో ఆల్ట్రాస్కేనింగ్ లేబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సామర్లకోటలో పరిశుభ్రమై త్రాగునీరు అందించాలని అధికారులను కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరణం ప్రసాద్‌రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనువాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి సంఘం అభివృద్ధికి సభ్యులందరూ కృషి చేయాలన్నారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కరణం శ్రీనివాసరావు, కార్యదర్శిగా కరణం సత్యనారాయణ, కోశాధికారిగా పోతుల శ్రీను, ఉపాధ్యక్షులుగా కత్తిరి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్సులుగా గుడ్ల నారాయణరావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కె.లాల్, కరణం గోవిందురాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో నాయకులు పెంకే రాజేష్, తూటిపాటి రాజు, పారి నాయుడుశ్రీను, తుంపాల శ్రీను, సప్పా సత్తిబాబు, బాలం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అవంతరాలను తొలగించేందుకు మండలంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 14న మరమ్మతులు చేపడుతున్నామని, కావున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాకినాడ విద్యుత్ శాఖ ఇఇ జి.ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 33/11 కెవి కాజులూరు, కుయ్యేరు, 11కెవి ఇండస్ట్రీయల్ సబ్‌స్టేషన్ పరిధిలోని కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం, శీల, ఒంటితాడి, దుగ్గుదురు, దుగ్గుదుర్రు పాటి, మేకలగరువు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబడవ, అండ్రంగి, ఉప్పుమిల్లి, పల్లిపాలెం గ్రామాలతోపాటు, పరిశ్రమలు, ఆక్వా చెరువులకు సంబంధించిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్టూ'నిజం'



స్వామి వివేకానందలో కార్పొరేట్ విద్య

ప్రజాశక్తి - జగ్గంపేట

తక్కువ ఫీజులకే స్వామి వివేకానంద స్కూల్ కార్పొరేట్ విద్యను అందిస్తుందని స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ తెలిపారు. స్థానిక గుర్రప్పాలెం రోడ్డులో 2008లో తమ విద్యాసంస్థలను ప్రారంభించామన్నారు. జగ్గంపేట మరియు పరిసర ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలనే సత్సకల్పంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా శ్రీ స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించామని, నాటి నుంచి నేటికి 16 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన తెలిపారు. 2013 - 14 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన శ్రీ స్వామి వివేకానంద జూనియర్ కాలేజీ ద్వారా విద్యను అందిస్తుందన్నారు. విద్యారంగంలో సదాశయంతో ఉన్న మేము నిరంతరం నేర్చుకునే ఒక విద్యార్థిగా ఉంటూ మరింత క్రమశిక్షణతో మరింత బాధ్యతగా నడుచుకుంటూ ఈ సమాజానికి భావి భారత పైరులను అందించడానికి కృతనిశ్చయంతో ఉన్నామని అన్నారు. ఎప్పటిలానే మీ ప్రోత్సాహాన్ని మాకందించి మాపై నమ్మకముంచాలని ఆయన కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌నే బాధ్యతగా భావించిన విద్యాసంస్థ వివేకానంద అని, ఈ సంస్థ కార్పొరేట్ విద్యాసంస్థ కాదని, క్యారెక్టర్ బిల్డప్ చేసే విద్యా సంస్థ అని తెలిపారు.

కరస్పాండెంట్ రఘురామ్




శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల భవనం

స్కూల్ ప్రత్యేకతలు:

- అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన
- 1 వ తరగతి నుంచి కంప్యూటర్ శిక్షణ
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, శిక్షలు లేని శిక్షణకు ప్రయత్నం
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక సెక్షన్లు
- మెరిట్ విద్యార్థులకై ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళిక
- ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన
- సాధారణ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దడం
- నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను సమాయత్తం చేయడం
- డ్యాన్స్, డ్రాయింగ్, కరాటే, భరతనాట్యంలో నిపుణులతో శిక్షణ
- క్రమం తప్పకుండా ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు
- ఆర్ఒ సిస్టమ్ ద్వారా సురక్షిత మంచినీటి సదుపాయం
- 10వ తరగతిలో గ్రేడ్ పాయింట్ల సాధనే లక్ష్యం
- రాజ్యాంగం పట్ల కనీస అవగాహన కల్పించుట
- బస్సు సదుపాయం కలదు

నేరాలు ఘోరాలు

ప్లాట్‌ఫారం మీదకు దూసుకెళ్లిన ఆర్‌టిసి బస్సు

డ్రైవర్ నిర్లక్ష్యంతో వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి బస్‌కాంప్లెక్స్‌లో బస్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ వృద్ధురాలు గాయాలపాలైయింది. బుధవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలావున్నాయి.. ఏలేశ్వరం డిపోకి చెందిన రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో జగ్గంపేట బస్ కాంప్లెక్స్‌లోని ప్లాట్‌ఫారం వద్ద నిలుపుదల చేసే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్లాట్‌ఫాం మీదకు బస్సు దూసుకెళ్లింది. దీంతో బస్సు కోసం ప్లాట్‌ఫారంపై ఎదురుచూస్తున్న సామర్లకోట మండలం గొంచెర్ల గ్రామానికి చెందిన మోర్త సుబ్బయమ్మను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కాలుపైకి బస్సు చక్రం ఎక్కడంతో కాలు నుజ్జు నుజ్జు అయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న పాత్రికేయుడు శ్రీనివాస్ వెంటనే స్పందించి ఆటోలో ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి వైద్యులు ప్రణిత్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణంలోని 6వ వార్డు కుమ్మర వీధిలో గ్యాస్ లీక్ అవడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మోర్త ముసలయ్య నివాసముంటున్న తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. అవసరం నిమిత్తం భద్రపరిచిన రూ. 80 వేలు నగదు, ఇంటికి సామాగ్రి అంతా పూర్తిగా కాలి బూడిద అయింది. బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం...బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి యజమాని ముసలయ్య వంట చేసుకుంటుండగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు రావడంతో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మంటలను అదుపు చేశారు. అనంతరం పెద్దాపురం అగ్నిమాపక సిబ్బంది ప్రమాధ స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో రూ. 80 వేలు నగదు మంటల్లో కాలిపోగా, ఇంట్లో ఉన్న టివి, ఫ్యాను, మంచం, బట్టలు, సామాగ్రీ అంతా మంటల్లో పూర్తిగా కాలి బూడిదయ్యాయి.

పిడిఎస్ బియ్యం నిల్వ చేసిన నిందితుడుతో అధికారులు

53 బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం శివారు గొల్లల మెట్ట ప్రాంతంలోని ఒక ఇంటిలో నిల్వ చేసిన 53 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను డిప్యూటీ తహశీల్దార్ గంధం రవి మాట్లాడుతూ బియ్యం అక్రమంగా నిలువ చేసి అమ్ముతున్న పుట్టా మనీంద్రను అదుపులోకి తీసుకుని, 2,650 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జగ్గంపేట ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులతోపాటు విఆర్ఒలు కె.సత్యరావు, బి.చిన్నారి పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా సారా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వసంతవాడ గ్రామ శివారున రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కారంకి నాగరాజు అనే వ్యక్తిని అదుపులో తీసుకున్నామని ఎస్ఐ ఎస్. శ్రీనివాసు తెలిపారు. దీనిపై కసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా పరమేశ్వరావు పుట్టినరోజు

ప్రజాశక్తి-తాళ్లపూడి

టిడిపి తాళ్లపూడి మండల శాఖ అధ్యక్షుడు నామ పరమేశ్వరరావు పుట్టినరోజును బుధవారం బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోనే కాకుండా నియోజకవర్గం పార్టీ కార్యక్రమాల్లో మంచి గుర్తింపు పొందిన పరమేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి నామనకి అభినందనలు తెలిపారు. భారీ స్థాయిలో బాణాసంచా కాల్చి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మైగాపుల బూరయ్య, బేకరీ ప్రసాద్, ఉడతా వీరేంద్ర, గుండుబోగుల ప్రసాద్, జడ్డు శ్రీను, కడలి కిరణ్, గోలి మణికంఠ, చిరంజీవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మినీ రైతు బజార్‌ను తెరిపిస్తారా ?

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలో ఒళ్లుగుంట దుర్గమ్మ గుడి వద్ద గత తెలుగుదేశం ప్రభుత్వంలో కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ అనుబంధంగా చాగల్లు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ మినీ రైతు బజార్ ఏర్పాటు చేశారు. రూ.15 లక్షల 43 వేల నిధులతో 2015 డిసెంబరులో అప్పటి మంత్రి నారా లోకేష్ దీన్ని ప్రారంభించారు.

మినర్వాతో భవితకు బంగారు బాట

ప్రజాశక్తి-కడియం

విద్యార్థులకు బంగారు భవిష్యత్తు మినర్వా పాఠశాలలోనే సాధ్యమని విద్యాసంస్థ కరస్పాడెంట్ సిహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. పాఠశాల ప్రాముఖ్యతను ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు. స్థానిక మినర్వా నగర్‌లో 26 ఏళ్ల క్రితం ఈ పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక వసతులతో, అతి తక్కువ ఫీజులకే కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం మినర్వా ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటూ ఆటపాటలు, సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలకు తమ స్కూల్ ప్రాధాన్యతనిస్తుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్, ఇంగ్లీషుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు నూతన ఒరవడితో విద్యార్థులను తీర్చిదిద్దడంలో స్కూల్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పెంచి పోటీ పరీక్షలకు సంసిద్ధులుగా తయారుచేస్తున్నామని వివరించారు.

అధునాతన కంప్యూటర్ ల్యాబ్

మినర్వా ప్రత్యేకతలు

- నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థ
- అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ టీచర్స్‌తో బోధన
- డిజిటల్ క్లాస్ రూమ్స్ ద్వారా అధునాతన శిక్షణ
- అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్
- 1వ తరగతి నుంచి కంప్యూటర్ శిక్షణ, మండల పరిసర ప్రాంతాలకు బస్సు సౌకర్యం
- సువిశాలమైన ఆటస్థలం
- పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు
- ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణ.

మినర్వా విజయాలు

- రెండు సార్లు స్టేట్ బెస్ట్ స్కూల్ అవార్డు
- ప్రముఖ మేగ్జైన్ బ్రైన్ ఫీడ్ వారిచే "ఆచార్యదేవోభవ" అవార్డు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి రెండు సార్లు ప్రతిభా అవార్డులు
- ఎపి ఐఐఐటికి పలువురు విద్యార్థుల ఎంపిక

గోదావరి బాలోత్సవంలో మినర్వా విద్యార్థులు

విచిత్ర వేషధారణలో మినర్వా విద్యార్థులు

కరాటే పోటీల్లో పోటీపడుతున్న మినర్వా విద్యార్థిని

19న హిందూ మత సమ్మేళనం

ప్రజాశక్తి - జగ్గంపేట

హైదరాబాద్‌లో ఈ నెల 19న జరిగే ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూ మతం సమ్మేళనం ను జయప్రదం చేయాలని అన్నమయ్య కళాక్షేత్రం విజయశంకర స్వామి కోరారు. బుధవారం మండలంలోని మల్లిసాలలో ఆశ్రమం వద్ద యోగి సిద్దరామయ్య ఆధ్వర్యంలో హిందూమతం సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ విద్వేషం, అసహనం, అసమానత్వం, సంకుచితత్వం వంటివి హిందూ మతంలో లేవన్నారు. సహిష్ణుత, శాంతియుత సహజీవనమే హిందూ మత ఆచరణ అని ఆయన అన్నారు. హెచ్‌పిఐ జాతీయ అధ్యక్షులు సాధు త్రినాధ్ దాస్ మాట్లాడుతూ ఎంతో విశాలభావన కలిగిన హిందూ మతాన్ని ఒక సంకుచిత చట్రంలో ఇరికించేందుకు కొన్ని మతోన్మాద సంస్థలు నిరంతరం ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బహుళత్వం, ఏకత్వభావన హిందూ మతానికి జీవనాడి అన్నారు. మల్లిసాల ఆశ్రమం యోగి సిద్దరామయ్య స్వామిజీ మాట్లాడుతూ సనాతమని చెప్పే హిందూ మతం వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. జూన్ 19న హైదరాబాద్‌లో జరిగే సమ్మేళనంలో పాల్గొంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిఐ జాతీయ క్యాదర్శి ఖదిజ్ఞాసి యొధ రాఘవదాసు, జై భారత్ జాతీయ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి యోధ మల్లికావల్లభ, జై భారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ సత్యనారాయణ పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్వామీజీలు

సినారేకు ఘనంగా నివాళి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ వేధుల శిరీష మాట్లాడుతూ డాక్టర్ సి.నారాయణరెడ్డి ప్రధానంగా కవి అయినా పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, యాత్ర కథనాలు, చలనచిత్ర గీతాలు, గజల్లు, బుర్ర కథలు, వ్యాసాలు, అనువాదాలు ఆయన కలం నుంచి వెలువడ్డాయని అన్నారు. సినిమాలలో మూడు వేలకు పైగా పాటలను ఆయన రాశారని అన్నారు. పద్మశ్రీ, పద్మభూషణ్, కళా ప్రపూర్ణ పురస్కారాలతోపాటు ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ అవార్డును కూడా ఆయన అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న పసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు, ఎస్. శ్రీనగేష్, రాజా, సత్యనారాయణ పాల్గొన్నారు.

సినారే చిత్రపటం నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

సిఎం ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన మల్లేపల్లి టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర మంత్రివర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి మండలంలోని మల్లేపల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగ రెడ్డి భద్రరావు, గ్రామ ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను, జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పోతుల దుర్గాప్రసాద్, పిల్లా సత్తిబాబు, వున్నమట్ల త్రిమూర్తులు, బిట్రా జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎపిఐఐసి కాలనీలో కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకార మహోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమర్థత ప్రాతిపదికగా రాష్ట్ర ప్రజలు కూటమికి అధికారాన్ని అప్పగించారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వృద్ధులచే కేకు కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణరాజు, ఎస్.శ్రీనగేష్, శిరీష, రాజా, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి-చాగల్లు, పెరవలి

ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఇతర మంత్రివర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని బుధవారం జిల్లాలో 29 ప్రదేశాల్లో డిజిటల్ స్క్రీన్స్ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. మండలంలోని చాగల్లు సుబ్రహ్మణ్యేశ్వర ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్స్‌పై ప్రత్యేక ప్రసారాన్ని మాజీ ఎంపిపి కేతాసాహెబ్, టిడిపి నాయకులు కరుటూరు సతీష్, నాదల శ్రీరామ్ చౌదరి వీక్షించారు. పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రమాణ స్వీకారాన్ని వీక్షించడానికి నాయకులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఎంపిటిసిలు రాపాక ప్రమీల, జనసేన మండల అధ్యక్షుడు పిప్పర రవి, టిడిపి మండల అధ్యక్షుడు అతికాల రామకష్ణమ్మ (శ్రీను), నాగిరెడ్డి నాగేశ్వరరావు, కోలాసీతయ్య నాయుడు, నందిప చక్రవర్తి, నల్లాకుల నాగన్న పాల్గొన్నారు.

24న పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 24 వ తేదీన శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీన జిల్లాలోని విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీలలో విధిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని డిపిఒ ఆదేశించారు.

టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు

ప్రజాశక్తి - అంబాజీపేట

వాకలగరువు గ్రామ చెరువుగట్టు ప్రాంతంలో సుమారు 200 మంది జనాభాతో 50 కుటుంబాలు నివసిస్తున్నారు. నివాసాల చెంత నిర్మిసున్న సెల్ టవర్ పనులను బుధవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన పేరాబత్తుల నాగరాజు ఇండాస్ అనే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ మరియు దాని నుంచి వెలువడే వివిధ రకాలైన కంటికి కనిపించని హానికరమైన కిరణాల వల్ల మానసిక రుగ్మతలు మరియు గర్భిణులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయంటూ గ్రామస్తులు ఆవేదనవ్యక్తం చేశారు. సెల్ టవర్ నిర్మాణం వెంటనే నిలుపుదల చేయాలంటూ గ్రామ పంచాయతీలో ఫిర్యాదుచేశారు. అయినప్పటికీ గ్రామ సర్పంచ్ పట్టించుకున్నా ఈ విషయమై సర్పంచ్ కలగజేసుకున్నా సెల్ టవర్ నిర్మాణ పనులు నిలుపుదల పనులు ఆపలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా వెంటనే సెల్ టవర్ నిర్మాణం ఆపాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని గ్రామస్తులు తెలిపారు.

సెల్ టవర్ పనులను అడ్డుకున్న స్థానికులు

మంత్రి సుభాష్‌ను కలిసిన ఎంఎల్ఏ వేగుళ్ల

ప్రజాశక్తి-మండపేట

అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా గెలిచి, చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం దక్కించుకుని, మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన వాసంశెట్టి సుభాష్‌ను మండపేట ఎంఎల్ఏ వేగుళ్ల జోగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్‌కు వేగుళ్ల పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

మంత్రిని కలిసిన ఎంఎల్ఏ వేగుళ్ల

నిరుపయోగంగా గ్రామ చావిడి

ప్రజాశక్తి-చాగల్లు

స్వాతంత్ర్యం రాక ముందు నుంచి మనసబు, కరణాల వ్యవస్థ ఉన్నప్పుడు గ్రామ చావిడి పాత్ర అమోఘం. టిడిపి ప్రభుత్వంలో విఆర్ఒలు వాడుకునేవారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ వ్యవస్థ వల్ల విఆర్ఒలు సచివాలయ పరిధిలోకి రావడంతో ఐదేళ్ల నుంచి గ్రామ చావిడి మూత పడిపోయింది. ఇప్పుడైనా ప్రజలకు అందుబాటులో గ్రామ చావిడి మెయిన్ బజార్‌లో ఉండడం వల్ల గ్రామస్తులకు గ్రామ చావడి అందుబాటులో వస్తుందని ప్రజలు కోరుకుంటున్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శించిన అడిషనల్ ఎస్‌పి

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎఆర్ అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా జాతీయ రహదారిపై రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. సమస్యలపై స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, ఎఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-పెరవలి

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో తొలిసారిగా క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎంఎల్ఏ కందుల దుర్గేష్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో బుధవారం పలువురు నాయకులు కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. నియోజవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎవరికీ మంత్రి పదవి రాలేదు. మొదటిసారి మంత్రి పదవి కందుల దుర్గేష్‌కు రావడంతో టిడిపి ఇన్‌ఛార్జి బూరుగపల్లి శేషారావు, బొడ్డు రామాంజనేయులు, రవివర్మ, కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, వెలగల సూర్యారావు, అతికాల శ్రీను పిప్పర రవికుమార్ అబ్బిశెట్టి సత్తిరాజు హనుమంతు సుబ్రహ్మణ్యం, మేడిచర్ల బుజ్జి వీర్రాజు, బండారు సాయి, కోట శ్రీను, కోటిపల్లి మురళీకృష్ణ, పి.నాగేశ్వరరావు, సందీప్ చక్రవర్తి, కోలా సీతయ్య నాయుడు, కంటిపూడి సూర్యనారాయణ, గుడాల రంగారావు అభినందనలు తెలిపారు.

మండల కార్యాలయంలో ప్రమాణం ప్రత్యక్ష ప్రసారం

యానాం వార్తలు

విన్నర్ విజేతకు కప్పును బహుకరిస్తున్న మునిస్వామి, రాజశేఖరన్

క్రికెట్ టోర్నీ విజేత అంబేద్కర్ లెవెన్స్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి స్టేట్ క్రికెట్ అసోసియేషన్ అనుబంధ యానాం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టకూరు హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న సియాచిమ్ క్రికెట్ టోర్నమెంట్ - 2024 లో బుధవారం ఆడిన ఫైనల్ మ్యాచ్లో నాగా లెవెన్స్‌పై అంబేద్కర్ లెవెన్స్ ఘన విజయం సాధించింది. హోరా హోరీగా సాగిన ఈ టోర్నీలో మొదటిగా బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ లెవెన్స్ 182 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన నాగా లెవెన్స్ 110 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మొత్తం పది జట్లు పోటీ పడగా విన్నర్‌గా అంబేద్కర్ లెవెన్స్, రన్నర్ జట్టుగా నాగా లెవెన్స్, మూడో స్థానంలో కెవిఆర్ జట్టు నిలిచింది. విజేతలకు ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్‌పి రాజశేఖరన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, చింతా వెంకన్న, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సంస్మరణ సభకు హాజరైన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయునికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

ఇటీవల గోదావరి నది స్నానానికి వెళ్లి మృతి చెందిన ఉపాధ్యాయుడు వాసిరెడ్డి మధుసూదనరావు ఐక్య ఉపాధ్యాయ సంఘం ఘనంగా నివాళులర్పించింది. బుధవారం జరిగిన ఆయన సంస్మరణ సభలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూఉపాధ్యాయుడిగా 24 సంవత్సరాలు విశేష సేవలు అందించారని, మధు అకాల మరణం విద్యాశాఖకు తీరని లోటు అని అన్నారు. తన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాల కార్మికుల గుర్తింపునకు తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

బాల కార్మికులను గుర్తించడం కోసం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు తెలిపారు. బుధవారం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల పేదరికం, నిరక్షరాస్యత కారణంగా ఎందరో బాలలు బాల కార్మికులుగా జీవిస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను పిల్లలతోనే చేయిస్తున్నారని అన్నారు. 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం పేర్కొందన్నారు ఆ దిశగా బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చాలని అన్నారు. 14 ఏళ్లలోపు పిల్లలతో పని చేయించడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

అవసరార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

'మీకోసం' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు అన్నారు. బుధవారం స్థానిక ఎపిఐఐసి కాలనీలోని అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు 'మీకోసం' సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఫలాన్ని ఆశించకుండా మంచి పనులు చేయడమే త్యాగమని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు పిల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తామంతా తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని కేటాయించి నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణరాజు, అడబాల రత్నప్రసాద్, సందీప్, బాబీ, శివ, వెంకీ, స్వామి, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

దాసం సూర్యనారాయణ, S/o. దాసం విష్ణుమూర్తి, డో.నెం. 6-76, తాటిపర్తి, గొల్లప్రోలు మండలం అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు అథారిటీ వారిచే 2012 సం॥లో జారీ చేయబడిన పాస్‌పోర్టు నెం. **K3761118** ది. 12-5-2024వ తేదీన నా ఇంటి నుండి గొల్లప్రోలులో వున్న జిరాక్స్ షాపు వద్దకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో పోయినది. దొరికినవారు ఈక్రింది నంబరును సంప్రదించగలరు.

సెల్: 9440008990

IN THE HONOURABLE COURT OF THE IVth ADDITIONAL DISTRICT JUDGE COM M.A.C.T AT SRIKAKULAM.
M.V.O.P 298/2022

Between:
Vanka Kamesu & 2 Others ...Petitioners.
And.
Karanam Sesha Rao & 2 Others ...Respondents

To,
R-2: Boddu Rajababu, S/o Late Narayana Rao, Owner of Lorry bearing No. **AP 39 Y 3499.** r/at D.No.41-7-15, Pusarta vari street, Budam pera(other). Kakinada (urban), East Godavari district.

Please take this notice in the above matter that the above matter is posted to 27-06-2024 for your appearance. You are here by directed to appear before the above court **at 10-30 A.M. on 27-06-2024** in person or thorough advocate with out fail. Otherwise the matter will be decided in your absence.

// By court order //

P. RAMESH KUMAR
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9491568939.